
# భయం

శ్రీమతి జి. ఉషా విఠల్



తెల్లగా తెల్లవారిపోయింది. కూరలమ్ముకునే వాళ్ళ కేకలతో మెలకువ వచ్చిన కిరణ్, మండుతున్న కళ్ళని బలవంతంగా తెరిచాడు. కూరలవాళ్ళ, పాలవాళ్ళ కేకలతో ఆటోరిక్షా స్కూటర్ల చప్పుళ్ళతో వీధంతా సందడిగా ఉంది. రాత్రి తను భయపడ్డ సంగతి జ్ఞాపకానికి వచ్చి నవ్వు వచ్చింది. ఒక్క క్షణం ఎంత భయపడి పోయాడో తలుచుకుంటే సిగ్గనిపించింది. ఎప్పుడూ లేనిది, ఏంటో అంతలా జడుసుకున్నాడు తను అనుకుంటూ బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ హాల్‌లోకి వచ్చాడు. తల్లి వంటింట్లో హడావిడి పడుతోంది. జరిగిన సంగతి తల్లితో చెబ్దామా అనుకుంటూ, "వద్దులే! తను మళ్ళీ ఊరికి వెళ్ళిపోతే ఒక్కర్తీ ఉంటుంది. అనవసరంగా భయపెట్టినట్టవుతుంది. అయినా విషయమేమిటో పూర్తిగా తెలుసుకోకుండా, ఆవిడ్ని కూడా గాభరా పెట్టడమెందుకు?'' అనుకుంటూ బాత్‌రూమ్ వైపు నడిచాడు. అతను మొహం తుడుచుకుంటూ హాల్‌లోకి వచ్చేసరికి వేడి వేడి కాఫీ తెచ్చి అతని చేతికి అందించి మళ్ళీ వంటింట్లోకి వెళ్ళిపోయింది అతని తల్లి విజయ. ఎనిమిదన్నర లోపలే వంట, టిఫిను ముగించి ఆఫీసుకి వెళ్ళిపోవాలి ఆవిడ. అతని తండ్రి పోయిన దగ్గర్నించీ నాలుగు నెలల క్రితం అతనికి ఐ.ఐ.టి.లో సీటు వచ్చే దాకా ఆ ఇంట్లో అతనూ, తల్లీ మాత్రమే ఉండేవారు. అతను చెన్నయ్ వెళ్ళిపోయిన దగ్గర నుంచీ ఆ ఇంట్లో విజయ ఒక్కర్తే ఉంటోంది. తల్లి ఎప్పుడూ, 'నాకు భయం వేసిందీ, నేను భయపడ్డాను' అని చెప్పినట్టు అతనికి గుర్తు లేదు. విజయ వంట చేసి అన్నీ టేబుల్‌మీద సర్ది కొడుక్కి అప్పగింతలు పెట్టి హడావిడిగా ఆఫీసుకి వెళ్ళిపోయింది. తల్లిని సాగనంపడానికి గేటు దగ్గరకి వచ్చిన కిరణ్‌కి ఎదురింటి సుందరం అంకుల్ కూరగాయలు బేరమాడుతూ గేటు దగ్గర కనిపించేసరికి ఆశ్చర్యంతో, "హల్లో అంకుల్! ఎప్పుడు వచ్చారు?'' అని పలకరించాడు సుందరం కిరణ్‌ని చూసి.

"నాలుగు రోజులైందోయ్ వచ్చి. నీకు ఐ.ఐ.టి.లో సీటు వచ్చిందటగా? మీ అమ్మ చెప్పింది. నువ్వెప్పుడు వచ్చావ్?'' అంటూ ఎదురు ప్రశ్న వేశాడు.

"నిన్న రాత్రి. వచ్చాను. బండి లేటయింది. ఇంటికొచ్చేసరికి పదిన్నర అయిపోయింది'' అంటూ సమాధానమిచ్చిన కిరణ్‌ని "కాఫీ తాగి వెళుదూగాని రా...'' అంటూ ఆహ్వానించాడు సుందరం. సుందరం వాళ్ళూ మూడేళ్ళ క్రితం ట్రాన్స్‌ఫర్ అయి ఢిల్లీ వెళ్ళిపోయారు. తండ్రి పోయిన కొత్తలో కిరణ్‌కి బాగా మోరల్ సపోర్టు ఇచ్చి, ధైర్యం చెప్పి, దిగులు పోగొట్టింది సుందరం దంపతులే! వాళ్ళకి పిల్లలు లేరు. రిటైర్‌మెంట్ ముందు ప్రమోషన్ ఇచ్చి దూరంగా ట్రాన్స్‌ఫర్ చేసినా, కాదనకుండా వెళ్ళి మూడేళ్ళు మూడు రోజుల్లా గడిపి, యాత్రలూ గట్రా ముగించుకుని రిటైర్ అయి నాలుగు రోజుల క్రితమే స్వంత ఊరు వచ్చి చేరారా దంపతులు. వాళ్ళు వెళ్ళి పోయిన కొత్తలో కిరణ్‌కి ఏదో పోగొట్టుకున్నట్టు వంటరితనంగా అనిపించినా రోజులు గడిచేకొద్దీ చదువులో పడి వాళ్ళను ఇంచుమించు మరిచిపోయాడు.

మూడేళ్ళలో ఎదురింట్లో ఏడాదికో

## పచ్చని సంసారానికి పది సూత్రాలు



1. కోరికలను అదుపులో పెట్టుకోవాలి. కుటుంబ ఆర్థిక స్థితిననుసరించి ఖర్చు పెట్టాలి.
2. ఇతరులను మంచిగా చూడాలి. ఎదుటి వారిని మెచ్చుకునే లక్షణాన్ని అలవర్చుకోవాలి.
3. మేము అధికులమనే భావన తగదు.
4. మార్పును మనసారా గౌరవించాలి, ఆహ్వానించాలి.
5. గతాన్ని గురించి ఆలోచించకూడదు. భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా మార్చుకోవాలి.
6. ఇతరులను సూటిపోటి మాటలు అనకూడదు.
7. ఆరోగ్య విషయాలలో భార్యభర్తలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్రమత్తంగా ఉండాలి.
8. మంచి స్నేహితులను తయారు చేసుకుని ఒకరి సమస్యలను మరొకరు పరిష్కరించుకోవాలి.
9. ప్రతి క్షణాన్ని ఆనందంగా గడిపేలా తీర్చిదిద్దుకోవాలి.
10. సంసారిక విషయాల్లో సహనం కలిగి ఉండాలి.

– డి. భరణి

కుటుంబం చప్పున అద్దెకి దిగినా, కిరణ్ వాళ్ళెవరితోనూ పెద్దగా పరిచయాలు పెంచుకోలేదు. మళ్ళీ ఇన్నాళ్ళకి 'అంకుల్' కనిపించేసరికి కిరణ్ ఎందుకో చాలా సంతోషం అనిపించింది. రాత్రి జరిగిన సంఘటన గురించి అంకుల్‌కి ఆంటీకి చెప్పాలి అనుకుంటూ "ఇప్పుడే వస్తాను" అంటూ ఇంట్లోకి వెళ్ళి బనీను మీద చొక్కా తొడుక్కుని, ఇల్లు తాళం పెట్టి ఎదురింటికి వెళ్ళాడు కిరణ్. సుందరం భార్య సుమిత్ర కిరణ్‌ని పలకరించి, ముగ్గురికి కాఫీ కలిపి తెచ్చి అందించింది. కాఫీ తాగుతూ ముగ్గురూ కాస్సేపు వీధిలో వాళ్ళ గురించి వీధిలో వచ్చిన మార్పుల గురించి మాట్లాడుకున్నాక కిరణ్, "అంకుల్! రాత్రి నాకు ఉన్నట్టుండి మెలకువ వచ్చింది. కరెంటు పోయింది. ఆ చీకట్లో వీధిలో వినిపించిన చిత్రమైన చప్పుడుకి, చెప్పొద్దూ నేను బాగా భయపడ్డాను. ఇన్నేళ్ళ నుండీ ఈ వీధిలో ఈ ఇంట్లో ఉంటున్నాం! నేనెప్పుడూ అంతలా భయపడలేదు..." తనంత సీరియస్‌గా చెబుతున్నా, ముసిముసి నవ్వులు నవ్వుతూ కొంటెచూపులు చూస్తున్న ఆ దంపతుల వాలకం చూసి, కిరణ్ మాట మధ్యలోనే ఆపేశాడు. సుందరం, సిగ్గుతో ఎర్రబడుతున్న కిరణ్ మొహం చూసి, అతని భుజం తడుతూ, "ఈ మధ్య మీ ఆంటీకి కూడా ఆ చప్పుడు వినిపించిందిలే! ఆవిడా బాగానే జడుసుకుంది. ఆ సంగతి నేను చెప్పడంకంటే ఆంటీ నోటంట వింటేనే బాగుంటుంది. చెప్పవోయ్ సుమిత్రా!" అనడంతో సుమిత్ర చెప్పడం ప్రారంభించింది.

* * *

మాంచి గాఢనిద్రలో వున్న సుమిత్రకి హఠాత్తుగా మెలకువ వచ్చింది. ఆమెకి సాధారణంగా నిద్ర మధ్యలో మెలకువ రాదు. మూడేళ్ళ క్రితం ట్రాన్స్‌ఫర్ పేరుతో వున్న ఊరు వదిలి వెళ్ళి రెండు రోజుల క్రితమే స్వంత ఊరు చేరారు. ఆమె, ఆమె భర్త. సామానూ గట్రా... సర్దుకుని అలసిపోయేడేమో, దిండు మీద తల వాల్చగానే మూసుకున్న ఆమె కళ్ళు, మళ్ళీ పక్షుల కిలకిలా రావాలతోనే తెరుచుకునేవి. కాని ఆ రోజు ఎందుకో నిద్ర మధ్యలో మెలకువ వచ్చింది. కళ్ళు తెరుచుకుని చుట్టూ చూసింది. కరెంటు పోవడం వల్ల ఫ్యాన్ తిరగడం లేదు. ఇంటా బయటా అంతా కాటుక లాంటి చీకటి. వీధిలో ఊరకుక్కలు గోలగోలగా అరుస్తున్నాయి. కుక్కల అరుపుల్ని అధిగమించుతూ వచ్చి చెవిన పడిన ఆ చప్పుడుతో ఆమెకి నిద్రంతా వదిలిపోయింది. ఏమిటా చప్పుడూ? ఆలోచిస్తూ శ్రద్ధగా వింది. ఒక డబ్బారేకుని రోడ్డు మీద లాక్కుంటూ పోతున్నట్టుందా చప్పుడు. చెవులని చాలా ఇబ్బంది పెట్టే 'క్రీచ్' మనే చప్పుడు. ఒక్క క్షణం ఆ వాతావరణం ఆ చప్పుడూ ఆమెని గాభరా పెట్టాయి. ఆ ఇల్లూ, ఆ వీధీ ఆమెకి కొత్త కాదు. అది వాళ్ళ స్వంత ఇల్లు.

మూడేళ్ళ క్రితం దాకా వాళ్ళు ఆ ఇంట్లోనే ఉండేవారు. ఎప్పుడూ ఎలాంటి భయాలూ ఆమెకి కలగలేదు. భయపడేటంతటి భయంకరమైన ప్రదేశమేమీ కాదు వాళ్ళు ఉంటున్నది. మధ్య తరగతి కుటుంబాలు ఉండే ఆ వీధి పగలంతా చాలా సందడిగా ఉంటుంది. పెద్దగా పెరడ్లు, తోటలు లేని చిన్న చిన్న ఇళ్ళు గట్టిగా మాట్లాడితే వినిపించేటంత దగ్గర దగ్గరగా ఉంటాయి. ఏనాడూ ఆమెకి ఎలాంటి భయాలూ కలగలేదు. ఆ ఆలోచన రాగానే ఆమె చప్పున తేరుకుంది. ఆ చప్పుడు ఆ వీధి దాటి దూరంగా దోతోంది. కుక్కల గోల తగ్గింది. అంతకంతకూ దూరమవుతున్న క్రీచ్‌మనే చప్పుడు వింటూ ఆమె మళ్ళీ నిద్రలోకి జారుకుంది.

* * *

మర్నాడు పనిలో పడిపోయిన సుమిత్ర రాత్రి తను విన్న చప్పుడు గురించి పూర్తిగా మరచిపోయింది. ఆ రాత్రి పక్క మీద వాలబోతున్న ఆమెకి సంఘటన హఠాత్తుగా గుర్తుకు వచ్చింది. పక్కన బెడ్‌లైట్ వెలుగులో పుస్తకం చదవుకుంటూ పడుకున్న భర్త మీద చెయ్యి వేస్తూ...

"నిన్న రాత్రి ఒక తమాషా జరిగింది" అంది. పుస్తకం మూయకుండానే ఆమె వైపుకి తిరుగుతూ.... "ఏమిటి? " అని అడిగాడు సుందరం.

"ఎన్నడూ లేదు. నిన్న రాత్రి ఏదో చప్పుడు విని జడుసుకున్నాను. క్షణం పాటు మిమ్మల్ని లేపుదామా? అని కూడా అనుకున్నాను. కాని అంతలోనే సర్దుకున్నాను. అలా చిత్రమైన చప్పుడు సుమండీ. ఒక డబ్బా రేకుని రోడ్డు మీద గీసుకుంటూ పోతే వస్తున్నట్లుగా ఉంది ఆ చప్పుడు. పగలైతే అంతగా పట్టించుకునే విషయం కాదు. రాత్రి కరెంటు కూడా లేదేమో చీకట్లో, కలత నిద్రలో ఆ చప్పుడు విని హడలిపోయాను. ఏమై ఉంటుందంటారూ?" అని అడిగింది. సుందరం క్షణం ఆలోచించి "ఆ చప్పుడు ఒకే చోట కాకుండా అలా వెళ్ళిపోయిందంటున్నావు




"జీవచ్ఛవం"లా బ్రతికేది ఎవరు?

"పదవి" పోయిన "రాజకీయ నాయకుడు"!

✣ ✣ ✣

మన "భారతదేశం" జన్మ ఎప్పుడు తరిస్తుంది?

"సినిమా తారల జన్మ దినోత్సవం" ఇంటింటా జరుపుకున్నప్పుడు!

✣ ✣ ✣

చిత్రాలలో "వాస్తవికత" ఎలా ఉంటుంది?

"సూది"లా ఉన్న హీరో, "గునపం"లా ఉన్న విలన్‌ని "చిత్తు"గా తన్ని పారెయ్యడం!

✣ ✣ ✣

"కోడలు" కాపురానికి రాగానే, కొడుకు "ఆర్డర్" చేసేది?

రెండో గ్యాస్‌స్టవ్!

✣ ✣ ✣

పాములోడికీ, మనకీ "తేడా" ఏమిటి?

వాడు "పాము" వెనకాల పరుగెడతాడు - పట్టుకోడానికి!

మనం దాని ముందు పరుగెడతాం - పారిపోవడానికి!

✣ ✣ ✣

ఊదరగొట్టే "పబ్లిసిటీ" దేనికి ఇవ్వాలి?

"చెత్త సినిమా"కి!

✣ ✣ ✣

పైకి రాలేని "మనిషి" ఎవరు?

"ఊబి"లో కూరుకుపోయినవాడు!

✣ ✣ ✣

ఎక్కువగా ఆలోచించేది ఎవరు?

పోగొట్టుకున్నవాడు!

✣ ✣ ✣

"గిన్నిస్‌బుక్"లోకి మన పేరు ఎక్కాలంటే?

నీళ్ళమీద నడవాలి!

✣ ✣ ✣

ఇంట్లో "వృద్ధులు" ఉంటే ఏమిటి లాభం?

వాళ్ళు పోయినప్పుడు "సెలవు" తీసుకోవచ్చు!

---

కాబట్టి ఏ ఆటో రిక్షాదో లేకపోతే కారుదో, ఏ పార్ట్ ఊడిపోయి వేళ్ళాడుతూ రోడ్డుకి గీసుకుంటూ పోయి ఉంటుంది" అన్నాడు.

సుమిత్ర ఆలోచిస్తూ "ఆటో రిక్షాదో, కారుదో అయి ఉంటే ఇంజను చప్పుడు వినిపించాలి గదా! అలాంటిదేం లేదు. పైగా ఫాస్ట్‌గా కూడా ఉండలేదా చప్పుడు. సావకాశంగా ఎవరో డబ్బారేకు లాక్కుపోతున్నట్టుగా ఉంది" అంది.

"ఈ వీధిలో నీ స్నేహితురాళ్ళు బోలెడుమంది ఉన్నారుగా! రేపు ఎవరినైనా అడిగి చూడు. నీలాగే ఎవరో ఒకరు విని ఉండకపోరు. ప్రస్తుతం ఆ డబ్బారేకు చప్పుడు గురించి ఆలోచనలు పక్కకి పెట్టి 'పడుకో'" అంటూ బెడ్‌లైటు వైపుకి తిరిగి, పుస్తకంలో మునిగిపోయాడు సుందరం. రేపు పక్కింటావిడనో, ఎదురింటావిడనో అడిగి చూడాలి. అని ఆలోచిస్తూ నిద్రలోకి జారుకుంది సుమిత్ర.

* * *

"సుమీ! ఏయ్! నిన్నే. లే... లే..." అంటూ భర్త కుదుపుతూ ఉంటే మండుతున్న కళ్ళను బలవంతంగా తెరవడానికి ప్రయత్నిస్తూ...

"ఏమిటి? ఏమైంది?" అంది ముద్దముద్దగా.

"అదిగో! విను. నువ్వు నిన్న విన్నానన్నది ఈ చప్పుడేనా?" భర్త కొద్దిగా గాభరాపడుతూ అడుగుతున్నాడు. అవును! అదే చప్పుడు! కుక్కలు అలాగే గోలగోలగా అరుస్తున్నాయి. కాని ఇవాళ కరెంటు ఉంది. చీకటిగా లేదు. వీధి దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి.

సుమిత్ర ధైర్యం తెచ్చుకుని పక్క మీద లేచి కూర్చుంటూ,

"టైమెంత అయిందీ?" అనడిగింది. సుందరం బెడ్‌లైటు పక్కనున్న టైంపీస్ చూసి "పన్నెండున్నర! నిన్నా ఈవేళకేనా?" అని అడిగాడు అతి రహస్యంగా. ఇద్దరూ గట్టిగా ఊపిరి తియ్యడానికే భయపడుతున్నారు. ఆ చప్పుడు అంతకంతకూ దగ్గరవుతోంది. అంటే



తమ ఇంటి గుమ్మం ముందుకి వస్తోందన్న మాట. భార్యా భర్తలిద్దరికీ ఒకే ఆలోచన వచ్చి, చటుక్కున పక్క మీద నుంచి లేచి రెండు అంగల్లో వీధి వరండా చేరుకున్నారు. వీధి వరండాకి రోడ్డు వైపు పెద్ద కిటికీ ఉంది. ఇద్దరూ ఆ కిటికీ దగ్గర చేరి ఆతృతగా వీధివైపు చూడసాగారు. ఆ చప్పుడు అంతకంతకూ దగ్గరై తమ ఇంటి ముందుకి రాగానే ఇద్దరూ ఎదురుగా కనిపించిన దృశ్యానికి ఏడవాలో నవ్వాలో అర్థం కాక స్తబ్దుగా చూస్తూ ఉండిపోయారు.

పొడుగ్గా లాంగ్ కోట్ తొడుక్కున్న, చలికాలం కాకపోయినా మఫ్లర్‌తో మొహమంతా కప్పేసుకున్న గూర్ఖా సైకిల్‌కి కట్టిన విరిగిపోయిన కొళాయి గొట్టం 'క్రీచ్... క్రీచ్...' మని చప్పుడు చేస్తూ ఉంటే కులాసాగా సైకిల్ తొక్కుకుంటూ పోతున్నాడు.

"మై గాడ్! రాస్కెల్! ఎంత హడలగొట్టాడు? డబ్బులు అడగడానికి వచ్చినప్పుడు వెధవకి వార్నింగ్ ఇవ్వాలి. అర్ధరాత్రి దయ్యం వేషం, పిశాచంచప్పుడూ! వీడూను!" అని నవ్వుకుంటూ భార్యాభర్తలిద్దరూ పక్కలకి చేరారు.

సుందరం, "అవునూ! నీ స్నేహితురాళ్ళెవరూ ఈ సంగతి నీతో చెప్పలేదా?" అని అడిగాడు దిండు సరిచేసుకుంటూ.

"ఏదీ? నేనింకా ఎవరితోనూ సరిగ్గా మాట్లాడందే! రేపు ఎదురింటి విజయని అడగాలి" అంది సుమిత్ర పక్క మీదకి ఒరిగి నిద్రపోయే ప్రయత్నం చేస్తూ. దూరంగా మరో వీధిలో ఆ చప్పుడూ, కుక్కల అరుపులూ వినిపిస్తుంటే, 'భలేవాడే! ఊరకుక్కలు వెంట పడకుండా ఉండటానికి ఈ ప్లాను వేసి ఉంటాడు' అనుకుంటూ నిద్రకి ఉపక్రమించింది.

* * *

"అవునాంటీ! సరిగ్గా మీలాగే నేనూ ఆ వాతావరణంలో, చీకటిలో ఆ చప్పుడు విని జడుసుకున్నాను. మీతో మాట్లాడటం మంచి దయింది. విషయం తెలిసింది" అన్నాడు కిరణ్ తేలికపడ్డ మనసుతో.

"వాడ్ని పట్టుకుని చీవాట్లు పెడదామా అంటే, వాడు పగలెక్కడా కనిపించడు. నెలకోసారి డబ్బుల కోసం మాత్రం వచ్చి నిలుచుంటాడు" అన్న సుందరం మాటలకి,

"వాడు వచ్చేదాకా ఎందుకు అంకుల్! ఇవాళ రాత్రే వాడిని పట్టుకుని నాలుగు దులిపేస్తాను చూస్తూ ఉండండి" అన్నాడు కిరణ్ ఆవేశంగా. మరి కాస్సేపు కబుర్లు చెప్పుకుని కాఫీకి, కథకీ థ్యాంక్స్ చెప్పి ఇంటికి వచ్చి చేరాడు కిరణ్.

* * *



## విజయశాంతి మహోపకారం!


*'లేడీ సూపర్‌స్టార్' విజయశాంతి, దేవయాని భర్త రాజకుమారన్ దర్శకత్వం వహిస్తున్న ఓ తమిళ సినిమాలో నటిస్తోంది. ఇప్పటికే వరుస ఫ్లాపులతో రాజకుమారన్ తీసే సినిమాలో హీరోయిన్‌గా చేయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదట. అలాంటి సమయంలో 'నేనున్నానంటూ' విజయశాంతి ఆయనగారి భుజం తట్టేసిందట. సినిమా గురించి తెలుసుకున్న వాళ్ళు 'ఈమెకే సినిమాల్లేవు, ఈమె వెళ్ళి ఆయనగారిని ఉద్ధరించడానికి బయలుదేరింది. దొందూ దొందే!' అంటూ జోకులు పేలుస్తున్నారు.*

మధ్యాహ్నం బాగా నిద్ర తీసి, పది గంటలకో స్ట్రాంగ్ టీ తాగడంవల్ల అర్ధరాత్రయినా కిరణ్‌కి నిద్ర రాలేదు. పుస్తకం చదువు కుంటూ పక్క మీద దొర్లుతున్న కిరణ్‌కి కుక్కలు గోలగా అరవడం, అన్ని చప్పుళ్ళనీ అధిగమిస్తూ, 'క్రీచ్... క్రీచ్..' మంటున్న చప్పుడు వినిపించింది. లైట్లు వెలుగుతూ ఉండటంచేతా, ఆ చప్పుడు దేని బాపతుదో తెలియడం చేతా, కిరణ్‌ని నిన్నట్లా భయమనిపించలేదు. మంచం మీద దిగ్గున లేచి కూర్చున్నాడు. త్వరగా తను బయటికి వెళ్ళి వాడిని పట్టుకోకపోతే వాడు తమ ఇల్లు దాటి వెళ్ళిపోతాడు. అర్ధరాత్రి వీడిని కేకేసి పిలవడం భావ్యం కాదు. ఇవాళ కాకపోతే రేపు మళ్ళీ మేలుకుని ఉండటానికి ఇంత తతంగమూ చెయ్యాలి అనుకుంటూ హడావిడిగా లేచి వీధి తలుపు తీసుకుని గేటు దగ్గరకి వచ్చాడు. అదే టైమ్‌లో గూర్ఖా సరిగ్గా వాళ్ళ ఇంటి ముందుకి వస్తున్నాడు. కిరణ్ ధైర్యంగా,

"ఏయ్! ఆగు!" అంటూ ముందుకి దూకి సైకిల్ హ్యాండిల్ బార్ పట్టుకుని ఆపి "నీకు బుద్ధి ఉందా....' అనబోయి ఆ లాంగ్‌కోటులో మఫ్లర్ చాటు నుంచి కనిపించిన పుర్రెనీ, పుర్రె ఇకిలిస్తున్న పళ్ళనీ, గుంటల్లాంటి కళ్ళనీ చూసి షాక్ తిని, "బాబోయ్!

ఇది నిజంగా దయ్యమే!' అని వెర్రి కేకలేసి విరుచుకపడిపోయాడు. స్పృహ తప్పి పడిపోయిన అతన్ని చూసి కిచకిచా నవ్వుకుంటూ ముందుకు సాగిపోయిందా అల్లరి దయ్యం!

❀



## అభిషేక్ పెళ్ళి!

*బిగ్‌బి ముద్దుల పుత్రుడు అభిషేక్‌బచ్చన్‌కి త్వరలో పెళ్ళికాబోతోందని బాలీవుడ్ బోగట్టా! ప్రేమించిన పిల్ల ఎలాగూ ఇంకొకరిని చేసుకొని వెళ్ళిపోయింది కాబట్టి, త్వరలోనే కొడుకుని ఓ ఇంటివాడిని చేసి మురిపించాలని తండ్రి ఆరాటపడుతున్నాడని ముంబాయి సినీ జనం చెప్పుకుంటున్నారు. కరిష్మా పెళ్ళయింది కాబట్టి, వెంటనే అభిషేక్‌కి కూడా చేయకపోతే బాలీవుడ్‌లో తనకు నామోషీగా ఉంటుందనికూడా అమితాబ్ భావిస్తున్నట్లు గుసగుసలు.*